# లా పాజ్, బొలివియ, లో జరిగిన మొదటి భారత్-బొలివియా విదేశాంగ శాఖ సంప్రదింపులు

నవంబర్ 21, 2014

రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మరియు ప్లూరి నేషనల్ స్టేట్ ఆఫ్ బొలివియ ల మధ్య మొదటి విదేశాంగ శాఖ సంప్రదింపులు 20 నవంబర్, 2014 న లా పాజ్ లో జరిగినవి. భారత డెలిగేషన్ కు విదేశాంగ శాఖ ప్రత్యేక కార్యదర్శి (అమెరికాస్ & CPV) శ్రీ ఆర్. స్వామినాథన్ నేతృత్వం వహించగా, బొలివియన్ డెలిగేషన్ కు బొలివియ ఉప విదేశాంగ మంత్రి జువాన్ కార్లోస్ అలుర్రల్డే తేజాడ నేతృత్వం వహించారు.

సుహృధ్భావ వాతావరణములో జరిగిన ఈ చర్చలు రాజకీయ, వ్యాపార, పెట్టుబడులు మరియు సాంకేతిక సహకారము తో సహా ద్వైపాక్షిక సంబంధాలలోని అన్నీ అంశాలను చర్చించాయి. ఇరు పక్షాలు ప్రస్తుతం వారి మధ్య వున్న బంధాలు, ముఖ్యముగా ఆర్థిక పరముగా, అవి చేరగలిగిన ఉచ్చ స్థాయిని ప్రతిబింబించుట లేదని వారు గుర్తించారు. ఆ స్థాయిని చేరుటకు వస్తున్న అడ్డంకులను తొలగించి అక్కడకు చేరుకొనుటకు కలిసి పని చేయాలని వారు అంగీకరించారు. ఇరు పక్షాల మధ్య సాధ్యమయే సహకారమునకు అనేక కొత్త రంగములను గుర్తించారు.

ఇరు పక్షాలు ముఖ్యమైన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై అభిప్రాయాలు పంచుకున్నాయి.

శ్రీ స్వామినాథన్ బొలివియ విదేశాంగ మంత్రి హిస్ ఎక్సెలెంసి డేవిడ్ చోకుఎహుయాంక ను వెళ్ళి కలిసారు.

మొదటి విదేశాంగ శాఖ సంప్రదింపుల విజయవంతమైన నిర్వహణ పై రెండు డెలిగేషన్ల నాయకులు తృప్తి వ్యక్తం చేస్తూ తదుపరి రౌండ్ న్యూ ఢిల్లీ లో ఇరు పక్షాలకు అనువైన తేదీలలో జరపాలని అంగీకరించారు.

లా పాజ్

నవంబర్ 20, 2014